# జోరుగా కొనసాగుతున్న ప్రచారం





భిక్కనూరులో ప్రచారం చేస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్, యాడారం, మాచారెడ్డి మండలలోని గజ్యానాయక్ తండా చౌరస్తాలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బీబీపేట్/దోమకొండ/మాచారెడ్డి/భిక్కనూరు/ రాజంపేట్, నవంబర్ 8 : బీబీపేట్‌తోపాటు మాందాపూర్, యాడారం, ఉప్పర్‌పల్లి, ఇస్సానగర్, మల్కాపూర్, కోనాపూర్ తదితర గ్రామాల్లో బుధవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కామారెడ్డి నియోజకవర్గంలో పోటీచేస్తున్న సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. దోమకొండతోపాటు అంచనూర్, అంబారీపేట్, ముత్యంపేట్, గొట్టిముక్కుల తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేసి సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ.. మాచారెడ్డి మండలం గజ్యానాయక్ తండా చౌరస్తాలో బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ సభ్యురాలు సుమలతశర్మ ఆధ్వర్యంలో మైనార్టీ మహిళలతోపాటు గ్రామంలో ఇంటింటికీ తిరుగుతు ప్రచారం నిర్వహించారు. మాచారెడ్డిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పొట్టిగని శంకర్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. భిక్కనూరులో బీఆర్ఎస్ నాయకుల కలిసి రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ కొమ్మల తిర్మల్‌రెడ్డితో గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీధర్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన మ్యానిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. రాజంపేటలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు గుర్రాల రవి, గుర్రాల గంగాధర్, మహేశ్ పంతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అధికారులు నిర్భయంగా పని చేయాలి



మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, నవంబర్ 8 : ఎన్నికల విధులు చాలా క్లిష్టమైనవి, నియమావళిని కచ్చితంగా అమలు చేయడంలో ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టిక్ సర్వేలెన్స్, ఎంసీసీ బృందాలు నిర్భయంగా పని చేయాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. ఎన్నికల్లో వ్యయ నియంత్రణ మానిటరింగ్ చేయడమే పెద్ద టాస్క్ అని, వ్యయ నిర్వహణపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. అధికారులు అభ్యర్థుల ఖర్చులు ఎలా లెక్కించాలి, వ్యయ నిర్వహణ ఎలా చేయాలో అవగాహన కల్పిస్తామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన, అక్రమంగా తరలించే డబ్బు, మద్యం, కానుకల వంటివి అరికట్టేందుకు ఫ్లయింగ్ స్క్వాడ్, వీఎస్టీ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. రాజకీయ నాయకుల సభలు, సమావేశాలకు ముందస్తు అనుమతి పొందాలని అన్నారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు కిషన్, సురేందర్ కుమార్, సింహారావు, సంతోష్, సతీశ్ యాదవ్, శాంతికుమార్, ఎఫ్ఎస్‌టీఎస్ఎస్‌టీ బృందాలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



శివార్ రాంరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

బీబీపేట్, నవంబర్ 8 : మండలంలోని శివార్ రాంరెడ్డిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రారంభించారు. కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను గుర్తు చేశారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధు లు, బీఆర్ఎస్ నాయకులు సైదుగారి అశోక్‌గౌడ్, మట్ట శ్రీనివాస్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**లింగాయిపల్లిలో**

కామారెడ్డి రూరల్, నవంబర్ 8 : కామారెడ్డి మండలం లింగాయిపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని మండల ఉపాధ్యక్షురాలు బోరెడ్డి అంజలిరెడ్డి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ దేమె అపర్ణారవి, గ్రామ కమిటీ అధ్యక్షుడు తోట మహేందర్, యూత్ కమిటీ అధ్యక్షుడు కూర వినయ్, పార్టీ సీనియర్ నాయకులు గాలి నారాయణ, బోరెడ్డి భైరవరెడ్డి, తోట రమేశ్, చిన్న తోట భూపతి, బాయికాడి రాజయ్య, గోను గొప్పుల రాజయ్య, కార్యకర్తలు మీసాల నర్సింహులు, రంజిత్, రాములు, నరేశ్, చిన్న తోట భూపతి, సంగి సంతోష్ పాల్గొన్నారు.

## గర్గుల్ పల్లె దవాఖానకు బెంచీలు అందజేత

కామారెడ్డి రూరల్, నవంబర్ 8 : కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామంలో ‘మన ఊరు’ ఫౌండేషన్ తరపున కట్టె బెంచీలు అందజేశారు. మన ఊరు ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రభాకర్, సర్పంచ్ రవితేజగౌడ్, కో ఆపరేటివ్ వైస్ చైర్మన్ శంకర్ గౌడ్, నిస్సి చెన్స్ పార్లర్ ఆర్థిక సహాయంతో బుధవారం బెంచీలు అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి సత్యనారాయణ, కోశాధికారి యూనుస్, సలహాదారులు భీమ్‌రెడ్డి, రాజేందర్‌గౌడ్, నారాయణపురం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం బహిరంగ సభకు తరలిరావాలి



మాట్లాడుతున్న తిర్మల్ రెడ్డి

భిక్కనూరు, నవంబర్ 8: జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో తరలిరావాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ మాజీ చైర్మన్ తిర్మల్‌రెడ్డి కోరారు. మండలకేంద్రంలో బుధవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కామారెడ్డి నుంచి పోటీ చేస్తున్న కేసీఆర్‌కు స్థానిక పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్నదని స్పష్టం చేశారు. ఆయనను భారీ మెజారిటీతో గెలిపించుకుంటే కామారెడ్డి మరింత అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు ఓడిపోతామని తెలిసికూడా ప్రజలను మాయ మాటలతో మభ్యపెడుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. షబ్బీర్‌అలీని నమ్ముకున్న కాంగ్రెస్ కార్యర్తలను ఆయన నట్టేట ముంచి నిజామాబాద్‌కు పారిపోయాడని ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డిని కామారెడ్డి ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఉద్యమాల గడ్డగా పేరున్న కామారెడ్డి ప్రజలు చైతన్యవంతులని, ఎవరిని గెలిపించుకోవాలో తెలుసన్నారు. సమావేశంలో గ్రంథాలయ సంస్థ రాష్ట్ర చైర్మన్ శ్రీధర్, ఎంపీపీ గాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్సింహారెడ్డి, నాయకులు నాగభుషణం గౌడ్, మహేందర్‌రెడ్డి, భూంరెడ్డి, భూమయ్య, వెంకటేశ్ పాల్గొన్నారు.

## అలరించిన జానపద నృత్యోత్సవం



మాట్లాడుతున్న డీఈవో రాజు

కామారెడ్డి, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని భవిత స్కూల్‌లో రాష్ట్ర విద్య పరిశోధన సంస్థ, జిల్లా విద్యాశాఖ సంయుక్తంగా జిల్లా స్థాయి జానపద నృత్యోత్సవాన్ని బుధవారం నిర్వహించాయి. నృత్యోత్సవ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఈవో రాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధి సాధించి అన్ని రంగాల్లో తమ ప్రావీణ్యాన్ని నిరూపించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు వాళ్లకు తగిన మార్గ నిర్దేశం చేయాలని సూచించారు. ఈ పోటీల్లో జిల్లా నుంచి వివిధ పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. జిల్లా స్థాయి జానపద నృత్యోత్సవంలో ప్రథమ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల(ఇసాయిపేట్), ద్వితీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఐలాపూర్), తృతీయ బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బీబీపేట్) విద్యార్థులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో అకడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్, సీఎంవో శ్రీపతి, ప్లానింగ్ కోఆర్డినేటర్ నాగేందర్, న్యాయ నిర్ణేతలు వసుధ, శ్రీదేవి, భవాని, భవిత స్కూల్ ప్రిన్సిపాల్ శివ చరణ్, రాజశేఖర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌లోకి జోరుగా చేరికలు

కామారెడ్డి/బీబీపేట్, నవంబర్ 8 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ నివాసంలో మాచారెడ్డి మండలానికి చెందిన బీజేపీ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై సుమారు 50 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారని అన్నారు. కామారెడ్డి అసెంబ్లీ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీఎం కేసీఆర్ పోటీ చేస్తున్నారని అన్నారు. గురువారం కేసీఆర్ నామినేషన్ వేయనున్నారని, భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని కోరారు. కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు పలువురు నాయకులు, ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో మాచారెడ్డి ఎంపీపీ లోయపల్లి నర్సింగరావు, జడ్పీటీసీ మిన్కూరి రాంరెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బీబీపేట్ మండలంలోని కోనాపూర్ గ్రామంలో జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 40 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరాయి. వారికి జడ్పీ వైస్ చైర్మన్ గులాబీ కండువాలు కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. సీఎం కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. బీబీపేట్‌కు చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యులు కామారెడ్డి నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యుడు తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఎంపీపీ బాలమణి, వైస్ ఎంపీపీ రవీందర్‌రెడ్డి, సర్పంచ్ నర్సవ్వ, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వెంకట్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న మాచారెడ్డి మండలానికి చెందిన బీజేపీ నాయకులు



కోనాపూర్ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానిస్తున్న జడ్పీ వైస్ చైర్మన్ పరికి ప్రేమ్‌కుమార్



బీబీపేట్‌కు చెందిన మున్నూరు కాపు సంఘం సభ్యులను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న తిమ్మయ్యగారి సుభాష్‌రెడ్డి